## జమీల్‌కు జాతీయ సేవా పురస్కారం

### ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ 27సార్లు రక్తదానం




ఎల్లారెడ్డివాసి జమీల్‌కు జయజయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో జాతీయ సేవా పురస్కారం అందజేస్తున్న సభ్యులు

ఎల్లారెడ్డిరూరల్, ఫిబ్రవరి 9: ఎల్లారెడ్డివాసి జమీల్‌కు ఆదివారం జాతీయ సేవా పురస్కారాన్ని అందజేశారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్‌లోని చిలుకలూరిపేటలో నిర్వహించిన కార్యక్రమంలో ఎల్లారెడ్డివాసి, ఉపాధ్యాయుడు, జిల్లా రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్‌కు జయ జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు, ఆంధ్రప్రదేశ్ పర్యావరణ నిర్వహణ కార్పొరేషన్ చైర్మన్ పొలంరెడ్డి దినేశ్‌రెడ్డి జాతీయ సేవా పురస్కారాన్ని అందజేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పని చేస్తూ, వ్యక్తిగతంగా 27సార్లు రక్తదానం చేయడమే కాకుండా, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి సకాలంలో రక్తదాన శిబిరాలను ఏర్పాటుచేస్తున్నందుకు జమీల్‌కు ఈ పురస్కారాన్నిఅ ందజేశారు.

## వాహనదారులు హెల్మెట్ ధరించాలి

గాంధారి, ఫిబ్రవరి 9: ద్విచక్రవాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని గాంధారి ఎస్సై ఆంజనేయులు సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లపై వాహనాలు నడిపేవారు రోడ్డు భద్రతా నిబంధలు పాటించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపకూడదని, ఫోర్‌వీలర్ నడిపేవారు తప్పకుండా సీట్ బెల్ట్ పెటుకోవాలని, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలున డపకూడదని సూచించారు.

## రైతులకు అందుబాటులో యూరియా



గోదాములో యూరియా

లింగంపేట, ఫిబ్రవరి 9: లింగంపేట సహకార సంఘం పరిధిలోని ఆయా గ్రామాల్లో ఉన్న గోదాముల్లో యూరియా అందుబాటులో ఉన్నట్లు సహకార సంఘం చైర్మన్ దేవేందర్‌రెడ్డి ఆదివారం తెలిపారు. యాసంగిలో పంటలు సాగు చేస్తున్న రైతులకు గోదాముల్లో యూరియా అందుబాటులో ఉన్నదన్నారు. లింగంపేట సహకార సంఘం పరిధిలోని శెట్పల్లి, భవానీపేట, ఐలాపూర్, లింగంపేట, పోతాయిపల్లి గ్రామాల్లోని గోదాముల్లో యూరియా అందుబాటులో ఉన్నదని, అవసరం ఉన్న రైతులు తీసుకెళ్లాలనితెలి పారు.

## మండలంలో 38,194 మంది ఓటర్లు

లింగంపేట, ఫిబ్రవరి 9: మండలంలోని 41 పంచాయతీల్లో 38,194 మంది ఓటర్లు ఉన్నట్లు ఎంపీడీవో నరేశ్ తెలిపారు. వీరిలో 19,821 మంది మహిళలు ఉండగా 18,372 మంది పురుషులు, ఇతరులు ఒకరు ఉన్నట్లు చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఓటరు జాబితా సిద్ధం చేసినట్లు తెలిపారు.

### నేడు చుక్కాపూర్ లో

## విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

మాచారెడ్డి, ఫిబ్రవరి 9 : మండలంలోని చుక్కాపూర్ గ్రామశివారులో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్‌లో సోమవారం విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు ఏఈ తిరుపతిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కామారెడ్డిరూరల్ సబ్‌డివిజన్‌లోని మాచారెడ్డి, వెల్పుగొండ (పాల్వంచ), రామారెడ్డి, సదాశివనగర్ మండలాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు ఈ పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరు కావాలని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లా అధికారులు హాజరవుతారని, ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంటవరకు నిర్వహించను న్నట్లుతె లిపారు.

## వ్యవసాయ బావిలో పడి యువకుడి మృతి



సిద్ధిరాములు (ఫైల్)

రామారెడ్డి (సదాశివనగర్), ఫిబ్రవరి 9: సదాశివనగర్ మండల కేంద్రంలోని గోసంగి కాలనీకి చెందిన యువకుడు కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్లి వ్యవసా య బావిలో పడి మృతి చెందిన ఘటన ఆదివారం చోటు చేసుకున్నది. స్థానిక ఎస్సై రంజిత్ తెలిపిన వివరాల ప్రకారం.. కళ్లెం సిద్ధిరాములు (17) ఉదయం 6 గంటలకు రోజు మాదిరిగా కాలకృత్యాలకు వెళ్లాడు. గంట అయినా తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా పాత చెరువు పక్కన ఉన్న వ్యవవసాయ బావి గట్టు పైన చెప్పులు కనిపించాయి. ప్రమాదశాత్తు బావిలో కాలుజారి పడిపోయాడని భావించి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గజ ఈతగాళ్ల సహాయంతో మృతదేహాన్ని వెలికితీసి, పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా దవాఖానకు తరలించారు. మృతుడి తండ్రి గంగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామనిఎస్సైతెలి పారు.

## నిజాంసాగర్ ప్రధాన కాలువలో వ్యక్తి గల్లంతు

నిజాంసాగర్, ఫిబ్రవరి 9 : నిజాంసాగర్ జలాశయం ప్రధాన కాలువలో చేపలు పట్టే ప్రయత్నంలో వ్యక్తి గల్లంతైన ఘటన ఆదివారం ఉదయం చోటు చేసుకున్నది. స్థానికులు, ఎస్సై శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లారెడ్డి మండలం అన్నసాగర్ గ్రామానికి చెందిన కర్రే విఠల్ (40) ఆదివారం ఉదయం 11 గంటలకు కొరబ సాయిలు, గుంటి సాయిలుతో మహ్మద్‌నగర్ నుంచి గున్కుల్ వెళ్లే దారిలో ఉన్న నిజాంసాగర్ ప్రధాన కాలువలో చేపలు పట్టడా నికి వెళ్లాడు. చేపలు పట్టే క్రమంలో కాలువలో నీటి ప్రవాహం ఎక్కువ ఉండడంతో విఠల్ అక్కడే గల్లంతయ్యాడు. డయల్ 100కు ఫిర్యాదు రాగా వ్యక్తి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

### ప్రారంభం కాని ఇందిరమ్మ

## మాడల్ హౌస్ నిర్మాణ పనులు



చిన్న గుంతలతోనే ఆగిన మాడల్ హౌస్ నిర్మాణ పనులు

నాగిరెడ్డిపేట, ఫిబ్రవరి 9: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రభుత్వ నిధులతో ప్రారంభించిన ఇందిరమ్మ మాడల్ హౌస్ నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. ఈనెల 3న వసంత పంచమి పురస్కరించుకొని నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో.. రూ.5 లక్షలతో ఇందిరమ్మ ఇండ్ల మాడల్ హౌస్ నిర్మాణ పనులను అధికారులు ప్రారంభించారు. ప్రారంభోత్సవం రోజు పిల్లర్ల కోసం చిన్నగా గుంతలు తీసి వదిలేశారు. రెండు నెలల వ్యవధిలో నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఉన్నతాధికారుల ఆదేశాలు ఉన్నాయి. కాని నేటికీ పనులు ముందుకు సాగడం లేదు.

# పారిశుద్ధ్యం అస్తవ్యస్థం

- మురికి కాలువల చుట్టూ పేరుకుపోయినపిచ్చిమొక్కలు
- దోమలస్వైరవిహారంతో రోగాల బారిన పడుతున్న ప్రజలు
- నిర్లక్ష్యం వహిస్తున్నఅధి కారులు

బీబీపేట్, (దోమకొండ) ఫిబ్రవరి 9 : సర్పంచుల పదవీకాలం ముగిసిపోవడంతో గ్రామాల అభివృద్ధి కోసం స్పెషల్ ఆఫీసర్లను ప్రభుత్వం నియమించింది. కానీ, స్పెషల్ ఆఫీసర్లు గ్రామాలకు వెళ్లకపోవడంతో పారిశుద్ధ్య పనులు కుంటుపడుతున్నాయి. దోమకొండ మండలంలోని అంచనూర్ గ్రామంలో స్పెషల్ ఆఫీసర్, గ్రామ పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంతో గ్రామంలో పారిశుద్ధ్య పనులు సరిగ్గా చేయకపోవడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. 1వ వార్డు, గాంధీ విగ్రహం సమీపంలో, అలాగే గ్రామం నుంచి అంబారీపేటకు వెళ్లే రోడ్డు, గ్రామ పంచాయతీ సమీపంలో మురికి కాలువలు శుభ్రం చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలోని పలు వార్డుల్లో మురికి కాలువలను శుభ్రం చేయకపోవడంతో వాటి చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి దోమలు సైర విహారం చేయడంతో వ్యాధులు వస్తున్నాయని వార్డు సభ్యులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులు పరిశీలించాల్సిన స్పెషల్ ఆఫీసర్లు తమకేం పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పారిశుద్ధ్య పనులు చేపట్టి తమను రోగాల బారినుంచి కాపాడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



అంచనూర్ గ్రామంలో ఒకటో వార్డులో శుభ్రం చేయని మురుగు కాలువలు



గాంధీ విగ్రహ సమీపంలో మురుగుకాలువల్లో పెరిగిన పిచ్చిమొక్కలు

## పెరిగిన నిత్యావసర ధరలు

గాంధారి, ఫిబ్రవరి 9: నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ధరలు పెరిగినప్పటికీ తప్పనిసరి పరిస్థితుల్లో పప్పులను ప్రజలు కొనుగోలు చేస్తున్నారు. ప్రతి ఆదివారం గాంధారి మండల కేంద్రంలో జరిగే అంగడికి చుట్టు పక్కల గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో వస్తారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని బాన్సువాడ, పిట్లం, బిచ్కుంద తదితర మండలాల నుంచి వ్యాపారులు పెద్ద ఎత్తున పప్పులను తీసుకువచ్చి విక్రయిస్తున్నారు. పప్పుల నాణ్యతను బట్టి పెసర పప్పు కిలోకు రూ. 130 నుంచి 140 రూపాయలు, మినప పప్పు రూ.140 నుంచి 160 రూపాయలు, కంది పప్పును రూ.140 నుంచి 150 రూపాయాల వరకు, జొన్నలు 60 రూపాయలు, గోధుమలు 50 రూపాయలకు కిలో చొప్పున విక్రయిస్తున్నారు. పప్పు దినసులను కొనుగోలు చేయడానికి గ్రామస్తులతో పాటు, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో పుప్పుల విక్రయ దుకాణాలు కిక్కిరిసిపోతున్నాయి. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం పప్పుల ధరలు భారీగా పెరిగినట్లు ప్రజలు తెలిపారు.



గాంధారి అంగడిలో విక్రయిస్తున్న పప్పులు

## గంజాయి విక్రయిస్తున్న ఎనిమిది మంది రిమాండ్




వివరాలు వెల్లడిస్తున్న ఎస్సై ఆంజనేయులు

భిక్కనూరు, ఫిబ్రవరి 9 : మండలంలో గంజాయి విక్రయిస్తూ, దాని వ్యసనానికి అలవాటు పడిన 8 మందిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్సై ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. భిక్కనూరు మండల కేంద్రానికి చెందిన పాల్వంచ భరత్, బేతి నిఖిల్, బసగల్ల నరేందర్, ర్యాగట్లపల్లి గ్రామానికి చెందిన మంతూరు విఘ్నేశ్, జంగంపల్లి గ్రామానికి చెందిన మెరుపుల విఘ్నేశ్, చాకలి పోషి బాలాంజనేయులు, గోత్రాల వంశీ, రామేశ్వర్‌పల్లి గ్రామానికి చెందిన సోమిశెట్టి నాగరాజు మొత్తం ఎనిమిది మంది మహారాష్ట్రలోని నాందెడ్ నుంచి గంజాయి తీసుకువస్తూ గంజాయికి అలవాటుపడ్డారు. మండలంలోని ఇతర గ్రామాలకు చెందిన అమాయక యువకులకు విక్రయిస్తున్నట్లు గుర్తించి శనివారం అరెస్టు చేశారు. వారి నుంచి 250 గ్రాముల గంజాయిని సీజ్ చేసి, జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.


## అ'పూర్వ' విద్యార్థుల సమ్మేళనం

రామారెడ్డి, ఫిబ్రవరి 9: మండలంలోని ఉప్పల్‌వాయి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన 1983-1984 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు గ్రామ శివారులోని ఓ ఫామ్ హౌస్‌లో ఆదివారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఒకరి బాగోగులను మరొకరు తెలుసుకొని, చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ప్రస్తుతం వారు చేస్తున్న ఉద్యోగ, వ్యాపార వివరాలను అడిగి తెలుసుకున్నారు. తమకు గతంలో చదువు చెప్పిన ఉపాధ్యాయులను శాలువా కప్పి సన్మానించారు. మృతి చెందిన ఉపాధ్యాయులను గుర్తు చేసుకొని, వారికి నివాళి అర్పించారు. ఆర్థికంగా వెనుకబడిన తోటిమిత్రులకు ఆర్థికసాయం చేయాలని తీర్మానించుకున్నారు.



ఉప్పల్‌వాయి ఉన్నత పాఠశాలకు చెందిన 1983-1984 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు

## కర్బూజ సాగుపై రైతుల ఆసక్తి



అవాజ్‌పల్లి తండా శివారులో సాగవుతున్న కర్బూజ పంట

బాన్సువాడ రూరల్, ఫిబ్రవరి 9 : బాన్సువాడ మండలంలోని సంగోజీపేట్, అవాజ్‌పల్లి, కాద్లాపూర్ గ్రామాల రైతులు మిశ్రమ పంటల సాగుపై దృష్టి సారిస్తున్నారు. నీటి సౌకర్యం అంతంత మాత్రంగానే ఉండడంతో తక్కువ నీటితో వివిధ రకాల పంటలను సాగు చేస్తున్నారు. ముఖ్యంగా వేసవికాలంలో వీరు సాగు చేస్తున్న కర్బూజ పంట మంచి లాభాలు తెచ్చిపెడుతున్నది. మార్చి ఏప్రిల్, మే నెలల్లో కర్బూజ పంట చేతికొచ్చే విధంగా జనవరి, ఫిబ్రవరిలో విత్తునాటుతున్నారు. వేసవిలో కర్బూజ పంటకు మంచి డిమాండ్ ఉండడంతో రైతులు ప్రతి సంవత్సరం కర్బూజ పంటను సాగు చేస్తున్నారు. తక్కువ నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకొని నీటిని పొదుపుగా వాడుకుంటూ కర్బూజ పంటను సాగు చేస్తున్నామని, మంచి లాభాలు వస్తున్నాయని రైతులు పేర్కొంటున్నారు.

## ఎలుగు బంటి సంచారంతో భయం భయం

లింగంపేట, ఫిబ్రవరి 9: మండలంలోని మెంగారం, చింతల్‌గుట్ట తండాల మధ్య ఎలుగుబంటి సంచారంతో ప్రజలు భయాందోళనకు గురువుతున్నారు. శనివారం రాత్రి తండా పరిసరాల్లో రాత్రి పూట ఎలుగుబంటి కనిపించినట్లు తండావాసులు తెలిపారు. ప్రధాన రహదారిపై ఎలుగుబంటి కనిపించడంతో ప్రయాణాలు చేస్తున్నవారు వాహనాలను నిలిపివేశారన్నారు. ప్రధాన రహదారిపై కనిపించిన ఎలుగుబంటి అటవీ ప్రాంతంలోకి వెళ్లిందన్నారు. రాత్రి పూట ఎలుగుబంటి కనిపించడంతో వాహనచోదకులు భయాందోళనకు గురవుతున్నారు. గతేడాది సైతం ఎలుగుబంటి చింతల్‌గుట్ట తండాలోని కుంటలోకి వచ్చిన నీరు తాగి వెళ్లేదని తండావాసులు తెలిపారు.

### నులి పురుగుల మాత్రల

## పంపిణీ కార్యక్రమం వాయిదా

లింగంపేట, ఫిబ్రవరి 9: మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం నిర్వహించే నులి పురుగుల మాత్రల పంపిణీ కార్యక్రమం వాయిదా వేసినట్లు మండల వైద్యాధికారి హిమబిందు ఆదివారం తెలిపారు. 0 నుంచి 2 ఏండ్ల వారికి అరమాత్ర, 2 నుంచి 19 ఏండ్ల వారికి ఒక మాత్ర వేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని వాయిదా వేసినట్లు ఆమె తెలిపారు.

### ఏకగ్రీవంగా మండల వైశ్య సంఘం

## కార్యవర్గం ఎన్నిక



నూతనంగా ఎన్నికైన ఆర్యవైశ్య సంఘం సభ్యులను సన్మానిస్తున్న జిల్లా అధ్యక్షుడు కంచర్ల బాలకిషన్

లింగంపేట, ఫిబ్రవరి 9: మండల ఆర్యవైశ్య సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు కంచర్ల బాలకిషన్ తెలిపారు. మండల కేంద్రంలోని రామాలయంలో ఆదివారం మండల సమావేశాన్ని నిర్వహించి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా బ్రాహ్మణపల్లి సంతోష్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా చింతల రాజు, ప్రధాన కార్యదర్శిగా జక్సాని ప్రవీణ్, సహాయ కార్యదర్శిగా ఉప్పల గంగాధర్, కోశాధికారిగా చింతగారి సంతోష్‌ను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులకు జిల్లా అధ్యక్షుడు పూలమాలలు వేసి శాలువాలు కప్పి సన్మానించారు. సమావేశంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## బంజారా యువసేన కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన యువసేన కార్యవర్గం సభ్యులు

మాచారెడ్డి, ఫిబ్రవరి 9 : మండలంలోని గజ్యానాయక్‌తండా, ఎక్స్‌రోడ్ పరిధిలోని చంద్రునాయక్‌తండాలో ఆదివారం బంజారా యువసేన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా దరావత్ షాదుల్‌నాయక్, ప్రధానకార్యదర్శిగా భూక్యా సుమన్, కార్యదర్శులుగా దుజీరాంనాయక్, రమేశ్‌నాయక్, ముఖ్య సలహాదారులుగా లక్ష్మణ్‌నాయక్, బన్సీలాల్‌నాయక్, బిలాల్ నాయక్, శ్రీనునాయక్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తండావాసులు రాములునాయక్, జబ్బర్‌లాల్‌నాయక్, రవి, రమేశ్, భిక్షపతి, భాస్కర్ తదితరులున్నారు.

### అయుర్వేద వైద్యురాలికి

## అంతర్జాతీయ గుర్తింపు

కామారెడ్డి రూరల్, ఫిబ్రవరి 9 : భారతదేశంలో మొట్టమొదటిసారి జరిగిన 8వ అంతర్జాతీయ ఆయుర్వేద కాంగ్రెస్‌లో కాలేయ వ్యాధులకు సంబంధించిన రీసెర్చ్ స్టడీ పైన కామారెడ్డి జిల్లా ఆయుర్వేద వైద్యురాలు చైతన్య రమావ త్ ప్రశంసా పత్రాన్ని శనివారం అందుకున్నారు. వైద్య రంగంలో ఆమె చేసిన సేవలకు అంతర్జాతీయ ప్రశంసా పత్రాన్ని నిర్వాహకులు అందజేశారు.




ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న వైద్యురాలు చైతన్య రమావత్

## ప్రమాదం ఉంది..స్పందించండి సారూ..

నాగిరెడ్డిపేట, ఫిబ్రవరి 9: మండలంలోని కిచ్చన్నపేట గ్రామంలోని బీసీ కాలనీలో రోడ్డు పక్కనే సింగిల్ ఫేజ్ మోటరు ప్రమాదకరంగా నేలపైనే స్టార్టర్, విద్యుత్తు తీగలు నెలకొని ఉన్నాయి. సింగిల్‌ఫేజ్ మోటరు వద్ద స్టార్టర్ కనిపించకుండా పిచ్చి మొక్కలు పెరిగి ఉండడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నా యి. స్టార్టర్ నేలపైనే ఉండడంతో చిన్నారులు, వృద్ధులు గుర్తించక పట్టుకున్నా, విద్యుత్తు తీగలు తాకినా ప్రమాదం చోటుచేసుకుంటుంది. పశువులు సైతం విద్యుదాఘాతానికి గురయ్యే అవకాశాలు ఉన్నాయి. అధికారులు స్పందించి మోటరు వద్ద పిచ్చి మొక్కలు, గడ్డిని తొలగించి, స్టార్టర్ డబ్బాను ఎత్తులో ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



నేలపైనే ప్రమాదకరంగా ఉన్న స్టార్టర్ డబ్బా, పెరిగిన పిచ్చిమొక్కలు